వెలిగండ్లలో గణిత టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గ స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ వెలిగండ్లలో బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి తెలిపారు. సోమవారం వెలిగండ్లలో నిర్వహి ంచిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారి గణిత టాలెంట్ టెస్ట్ కనిగిరి నియోజకవర్గం స్థాయిలో నిర్వహిస్తున్నామని ఈ టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు మొదట బహుమతి 70000, ద్వితీయబహుమతి 5000, తృతీయ బహుమతి 3000, ఇవేకాక మరికొన్ని బహుమతులు ఉంటాయని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొనాలని ఆయన కోరారు మరిన్ని వివరాలకు క్రింద నెంబర్లకు 7989246713, 9490180092, సంప్రదించాలని తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

నిరంతరం ప్రజల కోసం జగనన్న

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. సోమవారం రాళ్లపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ప్రభుత్వము వర్గ భేదాలు లేకుండా అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ గోన సుదర్శన్, ఎంపీటీసీ గిద్దా తిరుపతమ్మ బీసీ సెల్ అధ్యక్షులు ఎలుక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, గిద్ద బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, యువత అధ్యక్షులు నాని తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఏపీ రైతు సంఘం మార్కాపురం నియోజకవర్గ మహాసభ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మార్కాపురం నియోజకవర్గ మహాసభ నేడు అనగా 19వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల కేంద్ర మైన కొనకనమిట్లలోని గుజ్జుల ఎల్లమందరెడ్డి స్మారక భవ నం నందు జరుగుతుందని నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి పి.వి కొండయ్య సీపీఐ కార్యదర్శి కే. కోటేశ్వ రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్, జిల్లా అధ్యక్షులు దేవేండ్ల శ్రీనివాసులు మార్కాపురం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందే నాసరయ్య పలువురు రైతు సంఘం నాయకులు సీపీఐ నాయకులు హాజరవుతారన్నారు. ఈ సభ విజయవంతానికి రైతు సంఘం సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

గృహ నిర్మాణశాఖ డీఈ నిరీక్షణరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గృహ నిర్మాణాల లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని దర్శి డివిజన్ గృహ నిర్మాణ శాఖ డీఈడి. నిరీక్షణరావు అన్నారు. స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకంలో భాగంగా 480లో ఇండ్లు మంజూరు చేశారని, అందులో పూర్తి అయినవి 285 స్లాబ్ లెవల్ 29 రూఫ్ లెవెల్ 36 బేస్ మట్టం 48 ప్రారంభ దశలో ఉన్నవి 95 అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద 833 ఇండ్లు మంజూరు అయ్యాయని, అందులో 123 ఇండ్లు పూర్తి, స్లాబ్ లెవల్ 17 మిగిలిన వివిధ దశల్లోఉన్నాయి. గృహ నిర్మాణ స్థాయిని బట్టి సిబ్బంది నివేదికలు అందచేయాలన్నారు. ఏఈసీహెచ్ హనుమంత రావు, వర్క్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా మండలం లోని గనివానీపాడు గ్రామానికి చెందిన చిరుగురి కోటేశ్వరరావు నియమితులైనారు. ఆ పదవి తనకు దక్కేందుకు కృషిచేసిన మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డికి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకలలో బీ.ఎన్.సీ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని నర్ర మారెళ్ళ గ్రామానికి చెం దిన గుంటుపల్లి చెంచు రామయ్య కుమారుడు వివాహ మహోత్సవం వేడుకలు ఆదివారం రాత్రి విజయవాడలో వైభవంగా జరిగింది. వివాహ వేడు కలలో తెలుగు యువత నాయుకులు ఎంపీటీసీ బొల్లా నర సింహారావు చౌదరి, మండల తెలుగు అధ్యక్షులు మాన్నం రమణయ్య, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గోళ్ళ వీరబాబు, పోక వినోద్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వెంకయ్య వర్ధంతిలో అన్నదానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని, శానం పూడి గ్రామానికి చెందిన తొట్టెంపూడి వెంకయ్య వర్ధంతి సందర్భంగా సోమవారం పాత సింగరాయకొండ పంచా యతీ పరిధిలో ఉన్న తాతయ్య గిరిజన కాలనీ వాసులకు అన్నదానము చేశారు. కార్యక్రమం నిర్వహించిన న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఈ సందర్భం గా మాట్లాడుతూ కీ. శే.తొట్టెంపూడి వెంకయ్య మనవడు తొట్టెంపూడి సుబ్బానాయుడు ప్రతి సంవత్సరం పేదలకు సహాయం చేయుటకు ముందుకు వస్తున్నారని అన్నారు.

ప్లాస్టిక్ వాడకం వలన మానవ మనుగడకు ముప్పు

ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం ప్రశాంతంగా జీవిద్దాం : బి.కళావతి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ప్లాస్టిక్ వాడకం మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రశాంతంగా జీవిద్దాం అని నివేదిత రూరల్ డెవల ప్మెంట్ సొసైటీ డైరెక్టర్ బి.కళావతి అన్నారు. సోమవారం మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీ లో నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమ వారం ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ బి.కళావతి మాట్లాడుతూ ప్లాస్టిక్ పదార్థాలను కవర్లను వాడి పడేయడం వలన భూమిలో సంవత్సరాలు తరబడి అలానే ఉండిపోతాయన్నారు. ఆర్.పి. సుధారాణి వాలంటీర్ నాగమణి పొదుపు సంఘాల సభ్యులు రాణమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకం క్రింద

వైద్యానికి రూ.25లక్షలకు పెంపు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : 'డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ' పథకం క్రింద ఉచిత వైద్యం పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్ కుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి వై.ఎస్.ఆర్. ఆరోగ్య శ్రీ క్రింద అందించే వైద్య సహాయ ఖర్చును రూ.25 లక్షల వరకు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ పాటు ఎస్.పి. శ్రీమతి మలికా గర్గ్, అడిషనల్ ఎస్.పి. నాగేశ్వరరావు, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాధ సుజాత హాజరయ్యారు. అనంతరం జిల్లాలోని లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను కలెక్టర్, మేయర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు, బ్రోచర్ పంపిణీతోపాటు ప్రతి ఇంటిలో కనీసం ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయిస్తారన్నారు. జిల్లాలో సుమారు 5 లక్షల కుటుంబాలు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్నాయని చెప్పారు. వారందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ఇస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ యజమాని ఫోటోతోపాటు క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ను లబ్ధిదారుల ఫోన్తో స్కాన్ చేస్తే ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలు, ప్రభుత్వం ద్వారా వారు పొందిన వైద్య సేవలు అందులో ఉంటాయన్నారు. 3,257 రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్నాయన్నారు. ఈ పథకం క్రింద ఉచిత వైద్యంతోపాటు, ఆసుపత్రిలో ఉన్నందున ఉపాధి కోల్పోయినందున ఇంటికి వచ్చిన తరువాత 'ఆరోగ్య ఆసరా' క్రింద నెలకు 5 వేల రూపాయల నగదును కూడా ఇస్తున్నారన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అనవసరంగా డబ్బును వృధా చేసుకోకుండా ప్రభుత్వం అందించే ఉచిత వైద్యాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఒంగోలు జి.జి.హెచ్., ఎం.సి.హెచ్. తోపాటుఒక జిల్లా ఆసుపత్రి, 2 ఏరియా ఆసుపత్రులు, 8 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఆరోగ్యశ్రీ ప్రభుత్వ నెట్వర్క్ ఆసుపత్రులుగా ఉన్నాయన్నారు. 64 ఆరోగ్యశ్రీ నెట్వర్క్ పి.హెచ్.సి.లు. 38 ఆరోగ్యశ్రీ కార్పొరేట్ నెట్వర్క్ ఆసుపత్రులు, 12 ఈ.హెచ్. ఎస్. దంత వైద్యశాలలు ఉన్నాయన్నారు. ఇప్పటీ వరకు ఈ పథకం క్రింద మన జిల్లాలో 2019 నుండి ఇప్పటి వరకు రూ.469.40 కోట్ల వ్యయంతో 1,89,096 ఆపరేషన్లు -చేశారన్నారు. ఆరోగ్య ఆసరా క్రింద 95,331 మంది లబ్ధిదారులకు 57.70 కోట్లు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి ఒకటవ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 ప్రారంభమవుతుందని కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్లి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇస్తారన్నారు. అవసరమైన వారిని మెరుగైన వైద్య సేవల కొరకు ప్రభుత్వ నెట్వర్క్ ఆసుపత్రులకు సిఫారస్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా పోలీసులు ఇంటింటికీ వెళ్లి దిశ యాప్ను డౌన్లోడ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ యాప్ వల్ల ఉపయోగం, ఎలా వాడాలి అనే విషయాలను వారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, డి.సి.హెచ్.ఎస్. ఎస్.ఎన్.మూర్తి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, జి.జి. హెచ్. సూపరింటెండెంట్ భగవాన్ నాయక్. సి.ఎస్.ఆర్. ఎం.ఓ. తిరుమలరావు, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆగ్రహావేశాలను అసెంబ్లీ ముట్టడి వరకు తేవద్దు

ర్యాలీలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్రనాథ్ హెచ్చరిక

విశాలాంధ్ర-మార్కాపురం : అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా గతవారం రోజులుగా ప్రజా స్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం అమానుష మని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్య క్రమం సోమవారానికి ఏడో రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ అధికారంలోకి వస్తే అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంతోపాటు మంచి వేతనాలను అందిస్తామని పదేపదే వాగ్దానం చేసిన జగన్ అధికార అనంతరం ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించకపోగా మరోవైపు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అసెంబ్లీ ముట్టడి చేసే కార్యక్రమానికి పరిస్థితులు తీసుకురావద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీలు చేస్తున్న శ్రమ వెలకట్టలేనిదని, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వీరి భాగస్వామ్యం ఉన్నదని గుర్తు చేశారు. నెలకు కేవలం రూ 11,500 టీచర్ లు, అయా లకు రూ 7,000ల వేతనాలతో అంగన్వాడీలు, వాళ్ళు వారి కుటుంబాలను ఏ విధంగా నెట్టుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. ఔట్సోర్సింగ్ విభా గంలో పనిచేసే ప్రతి ఒక్కరికి కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని దేశంలోని అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు స్పష్టంగా పాలక వర్గాలకు ఆదేశాలను జారీ చేసినప్పటికీ వాటిని ఎక్కడ పాటించిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు టి. రేణుకా దేవి ప్రధాన కార్యదర్శి సి. వెంకటరత్నం, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందే నరస య్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే. కాశీం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. కల్పన, ఏ ఆవులయ్య, పి. రూబెన్, భాగ్యం, మల్లేశ్వరి, వై. సుబ్బమ్మ, లక్ష్మి, రమా, ప్రభావతి, సుభాషిని, రాజ్ కుమారి పాల్గొన్నారు.

50వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి

ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగాడీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. కరుణానిధి డిమాండ్ చేశారు. సోమవారం కనిగిరిలో ఆర్డిఓ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కరుణానిధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్1,2 పోస్టుల సంఖ్య పెంచి ఫ్రీ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇచ్చినటువంటి నోటిఫికేషన్లు ఉద్యోగ వయోపరిమితి 42 సంవత్స రాలుగా ప్రకటించారని, నిరుద్యోగ వయో పరిమితి 45 సంవత్స రాలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగ ంలో ఉన్న ఇంజనీర్ పోస్టు లను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేని పక్షంలో నిరుద్యోగ భృతి పదివేల రూపాయలు ఇవ్వాలని కోరారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళ నలు చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ కనిగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పుట్టా సుబ్బారావు మాట్లాడుతూ అధికారం రాకముందు జగన్మోహన్ రెడ్డి నేను విన్నాను. నేను ఉన్నాను. అని చెప్పి నిరుద్యోగుల ఓట్లు కొల్లగొట్టి అధికారం వచ్చిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల పొట్ట మీద కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్, ఇఫ్రాస్, సురేష్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పెన్ డౌన్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష అభియాన్ యూనియన్ నాయకులు దారా. నాగేంద్రుడు, సత్యనారాయణ, సుబ్బారెడ్డి తదితరులు డిమాండ్ చేసారు. తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెన్ డౌన్ చేసారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో వారు మాట్లా డుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన జీతాల బకాయిలు సకాలంలో చెల్లించి క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె చేయనున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు కనపర్తిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని కనపర్తి గ్రామంలోని శివాలయం వద్ద ఈ నెల 19న సామాజిక సేవా కార్యకర్త గ్రామరత్న కోమట్ల త్రినాధరెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు కోమట్ల త్రినాధరెడ్డి తెలియజేశారు. గుండె కంటి కిడ్నీ సంబంధిత వ్యాధులకు, చిన్న పిల్లల వైద్య సేవలు ఎముకలు కీళ్లు నరములు షుగర్ బీపీ సంబంధిత వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

న్యాయవాదులచే న్యాయవిజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : మైనార్టీల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ఉన్న షాదిఖానా ఫంక్షన్ హాల్ నందు మండల న్యాయసేవాధికార సంస్థ,గిద్దలూరు వారు ప్యానల్ న్యాయ వాదులచే న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ప్యానల్ న్యాయవాది షేక్ ఫాజిల్ మాట్లాడుతూ భారత దేశంలో నివసించే ఏ మతానికి సంబంధించిన వ్యక్తి భారత రాజ్యాంగం ప్రకారం మాత్రమే జీవించవలెనని. అందులో పొందుపరచిన హక్కులు, విధులను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించవలెనని తెలిపారు. ఏ వ్యక్తి అయిన న్యాయ సహాయం మరియు న్యాయవాది కొరకు మండల న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. న్యాయవాదులు ఎం. పిచ్చయ్య, డి.సిద్దయ్య, కె.జనార్దన్ రాజు, ముస్లిం మైనారిటీ అభి వృద్ధి సంక్షేమసంఘము అధ్యక్షులు షేక్. మహబూబ్ భాష, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, పాల్గొన్నారు.

సాగర్ జలాలు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : సాగర్ నీటి వృధాను అరికట్టేందుకు ఆర్డబ్ల్యూఎస్ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సోమవారం కనిగిరి పట్టణంలోని 20వ వార్డు పర్యటనలో భాగంగా పట్టణం లోని ఎన్ఏపి వాటర్ ట్యాంకు వద్ద సాగర్ జలాలు వృధాగా పోతున్నా యని నీటి కుళాయిలు పనిచేయడం లేదని ప్రజలు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి మున్సిపల్ చైర్మన్ అక్కడికి చేరుకొని వృధాగా పోతున్న నీటిని పరిశీలించి, లీకేజులను మరమ్మత్తులకు గురైన నీటి కుళాయి లను త్వరిత గతిన అరికట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల అధినేత అరుణోదర్ ఎస్ యన్ రసూల్ వైసీపీ నాయకులు చింతగుంట్ల కిషోర్ బాబు సచివాలయ సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విహారిలో చిత్రలేఖనం పోటీలు



విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మండలం దిగువమెట్ట నల్లమల అటవీ ప్రాంతంలోని వనవిహారిలో అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు ఆధ్వర్యంలో రేంజ్ ఆఫీసర్ జీవన్ కుమార్, డిఆర్వో వంశీకృష్ణ పర్యవేక్షణలో ప్రజలకు ఓపెన్ ఆర్ట్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా చిత్ర కారులు పాల్గొని ప్రకృతిలో సంచరించే వన్యప్రాణుల చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రకృతి రమణీయతను, నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణు లను గుర్తుకొచ్చే విధంగా చిత్రకారులు బొమ్మలు గీశారని అన్నారు. అలానే ప్లాస్టిక్ ఫ్లెక్సీలను అరికడుతూ క్లాత్ బ్యానర్ పై చిత్రకారులు బొమ్మల గీశారని అన్నారు. ప్రకృతి వన్యప్రాణులను ఉద్దేశించి బొమ్మలు గీసేందుకు ప్రకాశం జిల్లా నుంచే కాకుండా గుంటూరు, పల్నాడు, నంద్యాల జిల్లాల ప్రాంతాల నుంచి కూడా పలువురు చిత్రకారులు వచ్చి పాల్గొన్నట్లుగా అటవీశాఖ అధికారులు తెలిపారు. వన్య ప్రాణులపై ప్రకృతిపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు. పోటీలలో ప్రతిభ కనబరుస్తూ చక్కటి చిత్రాలు గీసిన వారికి అటవీశాఖ అధికారులు శాలువా, మెడల్ తో పాటు ప్రశంస పత్రంతో సత్కరించారు.

అనుమానంతో భార్యను హత చేశాడు

విశాలాంధ్ర-టంగుటూరు : అనుమానంతో భార్యను హతమార్చిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. టంగు టూరులోని వెస్ట్ పోతల చెంచయ్య కాలనీలో భార్యను గొంతుకోసి మరుగుదొడ్డిలో భర్త పడేశాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ ఖాదర్ భాష ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

హాండ్స్ ఆఫ్ కంఫాషన్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్

రుగ్మతలు లేని సమాజం కోసం పాటుపడదాం... సంస్థ డైరెక్టర్ ఎస్. ఆనంద్ బెంజిమెన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పట్టణంలోని హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సోమ వారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సంస్థ డైరెక్టర్ తెలగాల ఆనంద్ బెంజిమెన్ - మాధురి మాట్లా డుతూ రుగ్మతలు లేని సమాజ నిర్మాణం కోసం సంస్థ నిరంతరం పనిచేస్తుందని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న సూక్తితో ముందుకు వెళు న్నామని అన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ సింగ్ మాస్టరు, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ విజయ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, ప్రముఖ న్యాయవాది ఝాన్సీ రాణి తదితరులు మాట్లా డుతూ హాండ్స్ ఆఫ్ కంఫాషన్ స్వచ్ఛంద సంస్థ హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి ప్రోగ్రాం చేస్తూ, ప్రజలను చైతన్య వంతు లను చేయడమే కాక, ఆ వ్యాధి చోకకుండా తీసుకునే ముందు జాగ్రతలను తెలియపేరుస్తూ, వ్యాధి చోకిన వ్యాధి గ్రస్తులకు అండగా భరోసాగా నిలుస్తూ వస్తున్న సంస్థ కార్యకలాపాలను ప్రశంసించారు. క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరినొకరు ప్రేమానురాగాలు పంచుకొన్నారు. అనంతరం పేదలకు సంస్థలో సేవాభావం కలిగి పనిచేస్తున్న ప్రతి నిధులకు హాండ్స్ ఆఫ్ కంఫాషన్ సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ చేతుల మీదుగా బట్టల పంపిణీ చేశారు. హాండ్స్ ఆఫ్ కంఫాషన్ ప్రాజెక్టు మేనేజర్ కె.ఐజాక్ బాబు, లోక్ అదాలత్ నాయకులు వలీ సాహెబ్, సంస్థ ప్రతినిధులు పి.తిరుమలయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు సారథ్యంలో, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జరుగుతున్న చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన కొందరు యువకులు మైసూర్ ఎంపీ పేరుపై ఇచ్చిన పాస్ తో పార్లమెంట్లోకి ప్రవేశించి గ్యాలరీ నుండి పార్లమెంట్లోకి ప్రవేశించి కలర్ గ్యాస్ను ప్రయోగించి పార్లమెంటు సభ్యులను, పార్లమెంటు సిబ్బందిని, పాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేశారని దీనిపై మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లో చర్చించడానికి నిరాకరించినందుకు నిరసనగా మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఈనెల 20వ తేదీన చేపట్టే చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా యువజన కాంగ్రెస్ చేపట్టనున్న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి, ప్రకాశం జిల్లా నుండి యువతీ యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

వేలము ప్రకటన

మహారాష్ట్ర ఒంగోలు VIIవ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి వారి కోర్టులో
E.P.No.EP/0000315/2021 IN AOP 56/2018
డిక్రీహోల్డర్:
M/s. Shriram City Union Finance Limited Vinukonda Represented by its Authorised person ...DHr
And
Tumati Venkata Narayana ...JDrs

పై నంబరు ఎగ్జిక్యూషన్ పిటీషనులో 1వ జెడిఆర్ అయిన తూమాటి వెంకట నారాయణ గారికి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నది. ఈ కేసులో జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీకోర్టు వారు బహిరంగ వేలము వేయుటకు ది.02.01.2024 తేదీకి వాయిదా వేసి యున్నారు కనుక వేలములో పాల్గొనదలచిన వారు పై తెలిపిన తేదీన ఉదయము గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి వేలములో పాల్గొన వలసినది.

వేలము వేయబోవు ఆస్తి వివరములు: ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిష్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్-జిల్లా, కొనకొండ మండలం, పెద్దనపాలెం గ్రామపంచాయతీ ఏరియా, నరసింహనాయునిపాలెం గ్రామము, యస్.నెం.53/1 నందు య॥ 0.12 సెంట్లు, యస్.నెం.53/2 నందు య॥ 0.30 సెంట్లు, యస్.నెం.53/3 నందు య॥ 0.39 సెంట్లు, యస్.నెం. 53/4 నందు య॥ 0.32 సెంట్లు, యస్.నెం.53/6 నందు య॥ 3.80 సెంట్లు, యస్.నెం.53/9 నందు య॥ 1.73 సెంట్లు వెరశి మొత్తము య॥ 6.66 సెంట్లు స్థలమును ప్లాట్లుగా విభజించగా అందులో య॥ 0.18 సెంట్లు 496 చ॥ దింకులు లేదా 395.20 చ॥గ॥ లేదా 751.97 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.36 ఖాళీస్థలము ఈ దిగువ హద్దులలో: తూర్పు: ప్లాట్ నెం.35 లోని స్థలము 129.0 అ॥; పడమర: 24 అ॥ వెడల్పుగల రోడ్డు 120.6 అ॥; ఉత్తరం: 30 అ॥ వెడల్పుగల రోడ్డు 64.6 అ॥; దక్షిణం: జొన్నలగడ్డ చిన కోటయ్య యొక్క స్థలము 64.6 అ॥.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.హెచ్.ఆర్. విలువ	: 15,00,000/-
అమీనా విలువ	: 29,00,000/-
వేలం వాయిదా	: ది.02-01-2024
ఫర్దర్ హియరింగ్	: ది.08-01-2024

దంటూరి వెంకటేశ్వర్లు
డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాది,
ఒంగోలు. సెల్: 94402 65123

లోక రక్షకుడు యేసుక్రీస్తు...

- ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ వేడుకలు
- కేక్ కట్ చేసిన ప్రముఖులు, జర్నలిస్టులు, క్యాండిల్ లైట్ సర్వీస్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న పేస్ ఎస్ఆర్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో అతిథులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త కంది రవిశంకర్, ఒంగోలు టౌన్ డీఎస్పీ నారాయణ స్వామిరెడ్డి, సూర్య దినపత్రిక ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి నాగేశ్వరరావు, హాన్స్ ఇండియా దినపత్రిక బీఎం నరేష్‌లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవన్ దంపతులు హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. డాక్టర్ జాలాది మణిబాబు దైవ సందేశం ఇచ్చారు. లోక రక్షకుడు యేసు క్రీస్తు పుట్టుక గురించి సందేశం ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు గేరా అజయ్‌బాబు అధ్యక్షత వహించారు. యేసు క్రీస్తు పుట్టుక గురించి ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గేరాఅజయ్, ఉపాధ్యక్షుడు అంగలకుర్తి ప్రసాద్, కార్యదర్శి ఒంగోలు వసంత్ కుమార్, ట్రెజరర్ వేసుపోగు కోటయ్య, కావూరి ఇమ్మానుయేలు (వెప్పా), మక్కినరత్నం జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రామతీర్థం జలాశయం నీరు అన్ని వర్గాల ప్రజలకు సరఫరా చేయాలి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు పంచాయితీ పరిధిలో రామతీర్థం జలాశయం నీరు అన్ని వర్గాల ప్రజలకు సరఫరా చెయ్యాలని పంచాయితీ కార్యదర్శి నర్రా జగదీష్‌కు మాజీ ఎంపీటీసీ మరియు కొండేపి నియోజకవర్గ సమన్వయ కర్త బొడ్డు సతీష్ సోమవారం వినతిపత్రం అందజేశారు. పారిశుధ్య వ్యవస్థ మెరుగుపడాలని, అలాగే కుక్కల బెడద ఎక్కువగా ఉన్నం దున తక్షణమే చెర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు చెర్యలు తీసుకోవాలని, కొన్ని చోట్ల రోడ్ల మరమ్మతులు చెయ్యాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అంద జేసిన వారిలో టంగుటూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు గుంజి ఏడుకొండలు, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు ఈమని కోటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు పిల్లి భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైసీపీ బీసీ విభాగం కార్యదర్శిగా ద్రోణాదుల చెంచులు

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ కనిగిరి నియోజకవర్గం బీసీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ద్రోణాదుల చెంచులు నియమితులయ్యారు. కనిగిరి పట్టణం కొత్తపేట ప్రాంతవాసి అయిన ద్రోణాదుల చెంచులు పట్టణంలో ఆర్ఎంపీ వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తూ నిరంతరం ప్రజలతో ఉంటున్న వ్యక్తిగా అందరికీ సుపరిచితుడు. ఈ సందర్భంగా ద్రోణాదుల చెంచులు మాట్లాడుతూ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ విభాగం కార్యదర్శిగా ఎన్నికైన ద్రోణాదుల చెంచులను పలువురు వైసీపీ నాయకులు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు వరం వైఎస్ఆర్ బీమా

విశాలాంధ్ర-పామూరు : పేద కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా ఒక వరం లాంటిదని వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. పంచాయతీ పరిధిలో డివి పాలెం నందు మాచర్ల ఖాజా మస్తాన్ మరణించారు. సోమవారం వైయస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను మృతుడు సతీమణి సలీమాకి యాదాల వెంకట సాయి కిరణ్ చేతల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 17వార్డు మెంబర్ పఠాన్ రఫీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాప్ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు, గ్యారంటీ, కార్యక్రమంలో మంగళవారం మండలంలోని చింతల చెంచు గిరిజన గూడెంలో నిర్వహించారు. కార్యక్రమం బాండ్లు రూపంలో అందజేసిన బూతులలో ఇంటి ఇంటికి తిరిగి, భవిష్యత్తు గ్యారంటీ బాండ్లు పంపిణీ చేయటం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వారికి వర్తించే పథకాల గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ మాబూ, బట్టు సుధాకర్‌రెడ్డి, రావి క్రింది సుబ్బరత్నం, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్వ మల్లారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు అంబటి వీరారెడ్డి,రావిక్రింది సుబ్బారత్నం, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, డెసు నాగేంద్ర బాబు, చంటి, షేక్. ఇస్మాయిల్, షేక్. బాషా, రవి, కడిమెట్ల శ్రేను వాస యాదవ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్పందన", "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 250 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్దిష్ట వ్యవధిలోపు పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆయన చెప్పారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. కనిగిరి మండలం పునుగోడు గ్రామం నుంచి ఎం.సుబ్బారెడ్డి ఫోన్ చేశారు. తమ భూమి సర్వే నెం.272 కు సంబంధించి అడంగళ్, 1బి రావడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దారు ఆయన ఆదేశించారు. పొదిలి మండలం మల్లవరం గ్రామం నుంచి ఎన్. వెంకట రెడ్డి ఫోన్ చేశారు. తమ భూమికి సంబంధించిన సమస్య ఆర్.డి.ఓ. కోర్టులో ఉందని, వి.ఆర్.ఓ. వేరేవారి పేరు మీద పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని, పూర్తి స్థాయి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని పొదిలి మండల తహశీల్దార్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గిద్దలూరు మండలం సంజీవరావుపేట గ్రామం నుంచి జి.వెంకటేష్ ఫోన్ చేశారు. తమ గ్రామంలో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు కోరారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, విజయ సుగుణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జగన్ బీసీ వ్యతిరేకి

మాట్లాడుతున్న యోగయ్య యాదవ్

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి పిలుపు మేరకు బీజేపీ ఓ బీసీ జిల్లా అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్ అధ్యక్షతన ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77సంవత్సరాలు అయిందన్నారు. అధిక శాతం కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పరిపాలించిన విషయం తెలిసిందే కానీ ఆ పార్టీ బీసీలను చిన్నచూపు చూస్తూ అణచి వేచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. బీసీలంటే కేవలం జెండా కర్రలు మోసే కార్యకర్తలుగాను, నాయకులకు జిందాబాద్‌లు కొట్టే అనుచరులుగానే మిగిలి పోయారని వాపోయారు. రాష్ట్రములోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా బీసీ కమిషన్‌కు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ పేరుకుకులానికి ఒక కార్పొరేషన్ చొప్పున 56 కార్పొరేషన్‌లు పెట్టీ ఎలాంటి నిధులూ కేటాయించకుండా బీసీలను మభ్య పెడుతూ కార్పొరేషన్ ఆఫీసులో కుర్చీ, టేబుల్, తప్ప ఏమీ లేవని వీమర్చించారు. రాబోవు కాలంలో బీజేపీ ఆధ్వర్యములో ఓ బీసీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమించి ఈ ప్రభుత్వ మెడలు వంచి బీసీలను బీజేపీ వైపు మలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు రాయ పాటి అజయ్, రాంబాబు, రాజశేఖర్, కటారి సుధాకర్ యాదవ్, కాటా రాధాకృష్ణ మూర్తి, తిరుమల, మోసెస్, దనిశెట్ట రాము, నాగేంద్ర యాదవ్, శివ, టి.సత్య వతి, బి.రంగనాథ్, సంజీవ కుమార్, మిరియం శ్రీనివాస రావుయాదవ్, దామోదర్, అనిల్ పాల్గొన్నారు.

విదేశీ పర్యాటకుల ఆకర్షణకు ప్రభుత్వ చర్యలపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచ పర్యాటక మార్కెటులో భారతదేశ వాటా పెంపుకు విదేశీ పర్యాటకులను ఆకర్షించుటకు ప్రభుత్వ చర్యల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానమిస్తూ ప్రపంచ పర్యాటక మార్కెటులో భారత దేశ వాటా పెంపుదలకు కేంద్ర పర్యాటక శాఖ వారు ప్రయాణ వాణిద్యం, రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశీ మార్కెట్ల లోని భాతదేశ సంస్థల సాంఘుత్యంతో సమగ్ర మార్కెటింగ్-ప్రచార వ్యూహం, సమన్వయ ప్రచారంతో ఒక కార్యక్రమాన్ని చేపట్టిందని, దేశంలో వివిధ పర్యాటక ఉత్పత్తుల పెంపుదలకు కేంద్ర పర్యాటక శాఖ ఎప్పటికప్పుడు పరిశ్రమ నిపుణులతోను, సంబందిత వాటాదారులతో నిమగ్నమై వారి సలహాలను అభిప్రాయాలను తీసుకుంటుందని, సందర్శకుల రాకను పెంచుటకు పర్యాటక మంత్రిత్వ శాఖ "నమ్మ శక్యం కాని ఇండియా-2023 ఇండియాని సందర్శిం చండి" ప్రకటించిందని తెలిపారు. 2019 మొదటి ఆరు నెలలలో 52,96,025 మంది విదేశీ పర్యాటకులు భారత దేశాన్ని సందర్శించగా, 2023 మొదటి ఆరు నెలలలో 43,80,239 మంది మాత్రమే సందర్శించారని, పర్యాటకుల రాక బాగా తగ్గడంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 2023లో ఫితుర్, మాడ్రిడ్, స్పెయిన్, బెర్లిన్, దుబాయి, ఫ్రాంక్ ఫర్ట్, రష్యా, పారిస్, సింగపూరు, జపాన్, లండన్ మరియు అరేబియన్ తదితర మార్కెట్లులో జరిగిన అంతర్జాతీయ ప్రయాణ ఉత్సవాలలో పాల్గొని సంపూర్ణ గమ్యాన్ని చేరుటకు పర్యాటక మార్కెట్ల పెంపుకు పర్యాటక ఉత్పత్తులకు, చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

మూడు రోజులుగా కదలని కలం

విశాలాంధ్ర-కంభం : కదలని "కలం", మెదలని "మౌస్" విద్యా వ్యవస్థలో పలు కీలక అంశాలను స్తంభింపచేశాయి. తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన "పెన్ డౌన్" నిరసన కార్యక్రమం నేటికీ 3 రోజులుగా కొనసాగుతోంది. సమగ్ర శిక్షా సిబ్బంది తమ విధులను బహిష్కరించి, సహాయ నిరాకరణతో, సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. సోమవారం విద్యాశాఖ అధికారి కార్యాల యంలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఎమ్మెల్యే బుర్ర - గంగసాని

విశాలాంధ్ర-పామూరు : అట్టడుగు వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌కు మండల వైసీపీ అధ్యక్షులు గంగాసాని హుసేన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలతో పాటు రాజ్యాధికారం దిశగా పదవులు ఇస్తున్నారన్నారు. ఏఎంసి పదవి కోసం ఎంతమంది ప్రయత్నించినా దళిత వర్గానికి చెందిన సాల్మన్ రాజుకు అవకాశం కల్పించడం హర్షించదగిన విషయమన్నారు. ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేస్తున్నప్పటికీ కనిగిరి నుండి వైసీపీ అభ్యర్థిగా బుర్ర మధుసూదన్ యాదవ్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పోటీ చేయడం ఖాయమన్నారు. ఈనెల 21న ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని హుస్సేన్ రెడ్డి తెలిపారు. వైసీపీ మండల యువ జన అధ్యక్షులు పట్టణ ఉపసర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్, మండల కోఆప్షన్ షేక్ ఖాజా నాయక్ రసూల్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, నీరుకట్టు నాయబ్ రసూల్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మొగులూరులో సెమీ క్రిస్మస్

వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ తాటిపూడి సురేష్ బాబు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగులూరులో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభువు పట్ల దయ కృప కలిగి ఉండాలని ప్రజలు ప్రభువును అనుచరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు అనిల్ దైవ సందేశం వినిపించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

-ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు రిమ్స్ లో అదేవిధంగా జిల్లాలోని వివిధ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, పారిశుధ్య, సెక్యూరిటీ,పెస్ట్ కంట్రోల్ వర్కర్స్‌ల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ నిరాహార దీక్షలు మూడోరోజుకు చేరుకున్నాయి. ఒంగోలు రిమ్స్ లో పారిశుద్ధాన్ని నిర్వహిస్తున్న ఏజిల్ కాంట్రాక్టును రద్దు చేయాలన్నారు.శానిటరీ, సెక్యూరిటీ,పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ప్రతినెల 7వ తేదీన జీతాలు ఇవ్వాలని, సంవత్సరమునకు రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, మూడు షిఫ్టుల విధానం అమలు చేయాలని, రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు వేయాలని, సంవత్సరానికి వేతనంతో కూడిన పండుగ జాతీయ వారాంతపు సెలవులు ఇవ్వాలని, కార్మికులకు విశ్రాంతి గదిని ఏర్పాటు చేయాలని, మహిళా కార్మికులకు డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు సూపర్వైజర్లు వేధింపులు ఆపాలని, గుర్తింపు కార్డులు, అపాయిం ట్మెంట్ కార్డులు, వెంటనే ఇవ్వాలని చెప్పి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను వెంటనే రిమ్స్ యాజమాన్యం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కాకపోతే విధి లేని పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌డి సర్దార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి నాయకత్వం వహించారు. నిరాహార దీక్షలో ఎం కుమారి, ఎస్ సురేఖ, ఎస్ సౌజన్య, ఎస్ కే పర్వీన్, డి సుబ్బారావు, ఎస్కే బైరాగి, సిహెచ్ రత్నం రాజు, టి సురేఖ, ఎల్ మనీ, ధనలక్ష్మి, పి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ పల్లెలకు శ్మశాన వాటిక స్థలాలను కేటాయించాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని మాదిగ పల్లెలకు స్మశాన వాటిక స్థలాలను కేటాయించాలని కోరుతూ సోమవారం ఎంఆర్పీ ఎస్ నాయకులు తహశీల్దార్ వరకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీ ఎస్ గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్ బూదాల ఆనంద్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలైనా అనేక గ్రామాల్లో దళితులకు స్మశాన వాటికలు లేక, ఉన్నప్పటికీ సరైన రహదా రులు లేక, మృత దేహాలను తీసుకొని వెళ్లడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ కాలనీలోని సుమారు 400 కుటుంబా లకు గత 6 నెలలుగా రేషన్ వాహనం రాక, 2 కిలో మీటర్ల దూరం వెళ్లి రేషన్ తీసుకొనే పరిస్థితి వచ్చిందని, వృద్ధులు, వికలాంగులు బియ్యం మోసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, కాలనీకి దగ్గరో షాపు ఏర్పాటు చేసి రేషన్ పంపిణి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంఆర్పీ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మాట్టేమల్ల ప్రవీణ్, మండల సహాయ కార్యదర్శి మీగడ నాగేశ్వరావు, యువ జన నాయకులు కోడెం నాగ నరసింహులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ కళా వేదికకు 21 ప్రపంచ రికార్డులు

రామకోటేశ్వరరావును సన్మానిస్తున్న కళా వేదిక ప్రముఖులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : శ్రీ శ్రీ కళావేదిక సంస్థకు ప్రపంచ స్థాయిలో 21 ప్రపంచ రికార్డులు సాధించడం జరిగిందని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్ అన్నారు. ఈనెల 16, 17వ తేదీలలో ఏలూరు జిల్లా తాడేపల్లి గూడెంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య కళ ఉత్సవాలలో అంతర్జాతీయ కళా వేదిక చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ శ్రీ కొల్లి రమాపతి, జాతీయ కార్యదర్శి శ్రీమతి ఈశ్వరి భూషణం, కట్టా భాగ్య లక్ష్మి, చిట్టే లలితలు పాల్గొ న్నారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ చైర్మన్ శ్రీమతి పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి చేతుల మీదుగా అవార్డు అందుకోవడంఆనందంగా ఉందని ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలోని భీమవరం గ్రామ నివాసి చేబ్రోలు రామ కోటేశ్వరరావు ఆనందంవ్యక్తం చేశారు. రామకోటేశ్వరరావును దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

కనీసం పూర్తి జీతాలు కూడా ఇవ్వటం లేదు

- షిఫ్ట్ డ్యూటీలు లేవు, ఎంతమందికి చెప్పిన పట్టించుకున్న నాధుడు లేదు
- రిమ్స్ లో పనిచేస్తున్న "ఆయాల" యొక్క ఆవేదన

విశాలాంధ్ర-ఒంగోలు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనల మేరకు 64వ రోజు జన చైతన్య యాత్ర 24వ డివిజన్ ఏకలవ్య నగర్ లో జరిగింది,ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో "ఆయాల" గా పనిచేస్తున్న మాకు కనీసం పూర్తి జీతాలు ఇవ్వటం లేదని, 16వేల కు గాను 11వేలు ఇస్తున్నారని, అలానే షిఫ్ట్ డ్యూటీలు కూడా పాటించడం లేదని, పర్మినెంట్ చేస్తామని కూడా చెప్పారని ఇప్పటివరకు మమ్మల్ని పట్టించుకున్న నాథుడు లేదని,మా సమస్యలు జగన్మోహన్ రెడ్డి తీరుస్తాడని ఓటేసి మోసపోయామని,ఈసారి తప్పకుండా జనసేన పార్టీకి అండగా ఉంటామని తెలియజేసారు, ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఏర్పాటు కాబోయే ప్రభుత్వంలో తప్పకుండా నెరవేరుస్తామని తెలియజేశారు,ఈ కార్యక్రమం లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు పోకల హనుమంతు రావు,ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు,28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు ముత్యాల అరవింద్ బాబు, యాదల సుధీర్, ఉంగరాల వాసు, నవీన్ పవర్,అవినాష్ పర్చూరి తదితరులు పాల్గొన్నారు

వేతనాలు అడిగితే అణచివేతలా.. ఇదేమి రాజ్యం ?

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీలు చేస్తున్న శ్రమకు తగిన వేతనాలు పెంచాలని అడిగితే అణచివేతలకు పాల్ప డటం ఏమిటని ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రేఖఎలిజిబేత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల దీక్షలు సోమవారం ఏడవ రోజు కొనసాగాయి. ఈ మేరకు అంగన్వాడీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో హేల షారోన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజబెత్ మాట్లాడుతూ ఒక ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆరోపించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారించక పోతే ఇంటిదోవ పట్టిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిషరించకుండా, జటిలం చేసేవిదంగా సెంటర్ల తాళాలు పగలు కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.మజుందార్ లు మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి మహిళలు చేస్తున్నా పోరాటంలో సీఐటీయూ మీకు అని విధాలుగా అండదండలుగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంగన్వాడిలు వేతనం పెంచకపోతే సమ్మె విరమించేదిలేదు బెదిరింపులకు భయపడేదిలేదు అని హెచ్చరించారు.

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : అంగన్వాడీ సమస్యల పరిష్కరించాలని కేంద్ర కార్మిక సంఘాలైన సీఐటీయూ, ఏఐటీయూసీ కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. అంగన్వాడీ సమ్మె గత 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా బెదిరింపు ధోరణికి దిగింది. ఇతర ఉద్యోగులను పెట్టి తాళాలు పగలగొట్టి సెంటర్లో కాపుల పెట్టడం సరికాదు. ఉద్యోగాలు ఊడగొట్టే ధోరణికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఐక్యంగా అంగన్వాడీ సమ్మెని బలపరిచి ప్రత్యక్షంగా పోరాటాల్లో పాల్గొనాలని నిర్ణయించి ఈరోజు కలెక్టర్ గారికి అర్జీ ఇవ్వడమైనది. అంగన్వాడీ సమస్యని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని చెప్పి కోరడమైనది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటినపల్లి శ్రీనివా సులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సర్దారు, పీవీఆర్ చౌదరి ఉన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ పై శిక్షణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యం అభివృద్ధిపై స్కిల్‌డెవలప్మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ముండ్లమూరు, తాళ్లూరు మండలాల ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకట రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులకు ఉద్యోగాలు రావాలంటే వివిధ కోర్సులో రకరకాల వృత్తి కోర్సులో నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం సంపాదించుకోవచ్చు అని అన్నారు. ఒంగోలులోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు.

మోక్షగుండం సబ్ స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని మోక్షగుండం 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను సిఎండి జనార్దన్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఆర్ డి ఎస్ ఎస్ పనులను పర్యవేక్షించారు. అనంతరం సబ్ స్టేషన్ పరిధిలో నిరంతరం త్రీఫేస్ కరెంటు సప్లైకి సంబంధించిన కరెంటు సరఫరాను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డిఎస్ఎస్ పథకంలో భాగంగా ప్రకాశం జిల్లాకు రూ. 840 కోట్లు మంజూరయ్యాయని, పనులు చక చక జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలను మార్చడం ద్వారా కరెంటు ఆదా చేసుకోవచ్చన్నారు. ఒంగోలు ఎస్ ఈ కేవీజీ సత్యనారాయణ, ఈఈ కన్స్ట్రక్షన్ కే వెంకటేశ్వర్లు, మార్కాపురం ఈ ఈ ఆపరేషన్ పి. నాగేశ్వరరావు, మండల ఏఈ, హెల్పర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి తమ్మినేని సుజాతకు సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : వైయస్సార్ సీపీ రాష్ట్ర మహిళ విభాగం కార్యదర్శిగా కనిగిరి నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు కనిగిరి ఏడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత నియమితుల య్యారు. సోమవారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలోని మున్సిపాలిటీ చైర్మన్ ఛాంబర్‌లో ఘనంగా పూలమాలతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ బలోపేతానికి ఆమె చేసిన సేవలకు ప్రతిఫలంగానే పదవి స్వీకరించడం జరిగిందన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి ఎప్పుడు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి కౌన్సిలర్ దేవకి సత్యవతి, వైసీపీ నాయకులు దాసరి మురళి, కృష్ణ, ఖాజా, బొట్టు శ్రీనివాసులు, మన్సూర్, నాగూర్ భీ, భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : విద్యా శాఖ సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పెన్డౌన్ కార్యక్రమం చేపట్టిన ఉద్యోగులు ఈనెల 20వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్న నేపథ్యంలో సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఏపీటీఎఫ్ సిఐటియు పలు యూనియన్ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

దళిత యువత నైపుణ్యాభివృద్ధి పొందాలి

విశాలాంధ్ర - చీరాల : ఉపాధితో కూడిన నైపుణ్యాన్ని యువత సాధించాలని, ప్రభు త్వ పథకాలపై యువత అవగాహన పెంపొందించుకో వాలని డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలు సవాళ్లు అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సును చీరాల ఎన్జీవో హెూంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దళిత యువత నిరుద్యోగులుగా ఎక్కువ శాతంలో మిగిలిపోతున్నారని నైపుణ్యంతో కూడిన చదువులు చదువుకపోవడం కారణమన్నారు.డిబిఆర్ సి రాష్ట్రంలో పేద, దళిత,గిరిజన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఈ క్రమంలో యువతకు టైలరింగ్,సేంద్రియ వ్యవసాయం తదితర విషయాల పైన విస్తృతంగా ట్రైనింగ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.